# 269 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ





# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 28 మే, 2025 | పేజీలు : 06


## గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు అడిగితే..

# అరెస్టులా..?



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించకుండా మాజీ సర్పంచులను అర్ధ రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బాధన్కుర్తి,మస్కాపూర్,ఎర్వచింతల్ గ్రామాల మాజీ సర్పంచ్ లు పార్శపు శ్రీనివాస్,అడిదెల మహేందర్, కోడారి గోపాల్ అన్నారు.మంగళవారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన అనంతరం వారు మాట్లాడారు.హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్ళి బాధలు చెప్పుకుందామనుకుంటే సర్పంచులను అర్ధరాత్రి నిర్బంధ అరెస్ట్ లు చేసి వేధింపులకు గురిచేయడం ప్రభుత్వానికి సరికాదని అన్నారు.మ సొంత డబ్బులతో పట్టుకొమ్మల్లాంటి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే మేము చేసిన తప్పా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.చేసిన పనులకు డబ్బులు ఇవ్వమని సంవత్సరం నుంచి వేడుకుంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి దయచూపట్లేదని అన్నారు.పెండింగ్ బిల్లులు అడిగితే ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందన్నారు.సర్పంచ్ ల పదని కాలం ముగిసి 18 నెలలు అవుతున్నా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు.కేసులకు భయపడేది లేదని,సర్పంచుల బిల్లులు చెల్లించేదాకా ఊరుకునేది లేదని అన్నారు.

## ఉపాధి కూలీలకు సౌకర్యాలేవి?



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ, కోయవాగు గ్రామాలతో పాటు రెబ్బెన మండలంలోని రాంపూర్ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ ప్రదేశాన్ని మంగళవారం సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమ్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జిఒలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని అన్నారు. రోజుకు రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని,పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు చనిపోతే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని , డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పురుషోత్తం, చాప్లిస్ , శ్రావణి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ సేవలు అపూర్వం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** దేశ తొలి మాజీ ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సంధర్భంగా మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని సవరన్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద కాంగ్రెస్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలోనగర కాంగ్రెసఅధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి ప ద్మాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఇతర నేతలు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని సవరన్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆద్వర్యంలోనగర కాంగ్రెస్ అద్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్త చైర్మన్ సత్తుమల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ కార్పోరేటర్లు సరిళ్ల ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు, నేతలు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. నరేందర్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో ముఖ్య భూమిక పోషించడంతో పాటు జైలు జీవితం గడిపిన నెహ్రూ ఈ దేశ తొలి ప్రధానిగా నాడు పది శాతం అక్షరాస్యత లేని కాలంలో దేశాన్ని ముందుకు నడిపించిన తీరు చిరస్మరణీయమన్నారు. స్వాతంత్రానంతరం పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి ఈ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి పునాదులు వేసిన గొప్ప నేత అని కొనియాడారు. నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, నిహాల్ అహ్మద్, ఎలగందుల మల్లేశం, బొబ్బిలి విక్టర్, తదితరులున్నారు.

## స్వయం ఉపాధితోనే ఆర్థిక ఎదుగుదల



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం కోసం నిరుద్యోగులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.గత నెల 14 వరకు గొల్లపల్లి మండల వ్యాప్తంగా ,ఎస్సీ కార్పొరేషన్ 761 ,బీసీ కార్పొరేషన్ విత్ ఫెడరేషన్ 1576 ,ఈ బీసీ కార్పొరేషన్ 41 ,మైనారిటీ కార్పొరేషన్ 103 ,క్రిస్టియన్ మైనారిటీ 4, నాన్ బ్యాంక్ లింక్డ్ 187 మొత్తం 2707 మంది లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు .యూనిట్ల మంజూరు కోసం పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కేటగిరీల వారీగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు గాను దరఖాస్తుదారులకు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు మంగళవారం తో ముగిశాయి .మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి 2707 దరఖాస్తులు రాగా కేటగిరీల వారిగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఒక్కొక్కరిగా వారు ఎంచుకున్న యూనిట్ నిర్వహణ ,యూనిట్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాల వంటి వివరాలను ఇంటర్వ్యూలో అధికారులు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేష్ రెడ్డి, అనిల్ ,సెర్ప్ ఏపీఎం త్రివేణి ,బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు .

## సంక్షేమ పథకాల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు..

ప్రజా పక్షం / ముస్తాబాద్ : బిఆర్ఎస్ పార్టీ కి ప్రజల్లో ఉనికి కోల్పోతుందని సిరిసిల్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అభివృద్ధి చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎల్లా బాల్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వామిచ్చిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడానికి శాంతియుతంగా వెళ్తే కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై దాడి చేయడానికి ప్రయత్నిస్తే తిరిగి దాడి చేశారన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి మహిళలకు ఉచిత బస్ సబ్సిడీసిలిండర్ ప్రభుత్వం అందించిందన్నారు. సంక్షేమపథకాలను అభివృద్ధిని బిఆర్ఎస్ నాయకులుఅడ్డుకున్నప్రజల్లోకితీసుకువెళ్తామని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, కొండం రాజిరెడ్డి, కొప్పు రమేష్, కొండల్రెడ్డి, మిరుదొడ్డి భాను,నరేష్,శిలా ప్రశాంత్, భానుచందర్ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

ప్రజాపక్షం / కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని బావుసాయి పేట గ్రామానికి చెందిన పంబాల భూమయ్య అనే వ్యక్తి గతంలో కరెంటు షాక్ తో మృతి చెందగాసెస్ ద్వారా తన కుటుంబానికి మంజూరయిన రూ 5లక్షల చెక్కును మృతుని భార్య అనిత,కు సెస్ వైస్ చెర్మన్ దేవరకొండ తిరుపతి, అందజేశారు. సెస్ ప్రతినిధులు బైరాగోని మల్లయ్య షేక్ రహీమ్, సెస్ ఏఈ దివ్య, మాజీ సర్పంచ్ కేంద గంగాధర్,తిరుపతి, యుసఫ్, షాదుల్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండలంలోని సింగారం గ్రామ శివారులో ఉన్న దర్గావలి గుట్టవద్దకు ఎల్లారెడ్డిపేట బీజేపి శ్రేణులు సందర్శనకు వెళ్ళారు. అక్కడ ఉన్న ప్రభుత్వభూమిలో అక్రమంగాపెద్దు నిర్మాణం చేసి ఉన్న కట్టడాన్ని అధికారులుజేసిబీతోఉదయాన్నే తీసివేశారు. ఘటన స్థలంలో 144 సెక్షన్ అమలు ఉందని గ్రామ ప్రజలు వెళ్ళవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్లారెడ్డిపేట ఠాణాకు మహేష్ గీతే చేరుకున్నారు. ఘటన స్థలానికి పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువురిని శాంతింప చేసే ప్రయత్నం చేశారు. డీఎస్పీ చంద్రశేఖర్ గుట్ట వద్దకు చేరుకున్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండాప్రయత్నం చేశారు. బీజేపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఠానాకు తరలించారు. గుట్టవద్ద ఉన్న నలభై ఎకరాల భూమి కబ్జా జరుగుతుందని బీజేపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆరోపించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .గుట్టపై అభివృద్ధి పేరిట రోడ్డు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇచ్చామన్నారు. గుట్టపై నిర్మాణాలను ఆపాలని కోరారు. గుట్టపై హిందు దేవుళ్ళ పరిశీలనకు అనుమతులను ఇవ్వాలని విలేకరుల సమావేశంలో కోరారు. ఆగమన శాస్త్ర ం ప్రకారం ఉండవలసినవి ఉండాలని,లేని వాటి ని తొలగించాలని రెడ్డబోయిన గోపి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పొన్నాల తిరుపతి రెడ్డి,దాసరిగణేష్,కిరణ్నాయక్,మండలధ్యక్షులు రేపాక రాంచంద్రారెడ్డి,నందుపట్ల లక్ష్మారెడ్డి, తదితరులున్నారు.

# రవాణా వ్యవస్థ ఆధునీకరణ కోసమే ‘పిఎం ఇ–డ్రైవ్’

### కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, నగర ప్రజా రవాణా వ్యవస్థను ఆధునీకరించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు. అందులో భాగంగానే పిఎం ఈ డ్రైవ్ పథకంతో దేశవ్యాప్తంగా 2026 సంవత్సరం వరకు ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలనే లక్ష్యంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడారు. ఆ దిశలో ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి 2000 బస్సులు కేటాయించడం హర్షనీయమన్నారు. దీనికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. పర్యావరణ రహిత ప్రజా రవాణాతో ఎలక్ట్రానిక్ బస్సుల విస్తరణ ప్రధానమైనదన్నారు. ప్రధానంగా భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంతో కార్బన్ ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని రక్షిస్తూ పరిశుభ్రమైన ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం పర్యావరణ అనుకూల రవాణా కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ అనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుందన్నారు. ఇది భవిష్యత్తులో రవాణా వ్యవస్థకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా దీని వల్ల డీజిల్ దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుందని, ఇంధన ఖర్చు తగ్గి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఉద్భవించిందనితెలిపారు.

## త్యాగమూర్తి.. రమాబాయి అంబేద్కర్‌కు నివాళి



ప్రజాపక్షం/రామగుండం : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్టు భవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ నాతరి రాయమల్లు, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్లు రమాబాయి చిత్రపటానికి పూలమాలల వుసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంతో రమాబాయి ది కీలకపాత్ర పోషించారన్నారు. దళిత, బహుజన, అణగారిన వర్గాల ప్రజల చైతన్యం కోసం ఆమె కృషి చేశారన్నారు. ఆమె సేవలు, త్యాగం మరువలేనివన్నారు. రమాబాయి ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలన్నారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైన రాజేష్, ట్రస్టు వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, నాయకులు కలవల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



ప్రజాపక్షం/గంగాధరః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001– 2002 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి అనురాధ (39) గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందగా ఆమె కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.80 వేలు సమీకరించి ఆమె ఇద్దరు కుమారుల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను మంగళవారం ఆమె కుమారులకు అందజేశారు. భవిష్యత్తులో స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మిత్రులందరూ సాయం చేసినందుకు అనురాధ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాసాని రాజయ్య మృతి బాధాకరం



ప్రజాపక్షం/ముత్తారం/ మంథని : తన చివరి శ్వాస వరకు కార్మికుల హక్కుల కోసం నిలబడ్డ నాయకుడు బాసాని రాజయ్య అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. మంథని డివిజన్ లో హమాలి సంఘాల వ్యవస్థాపకులు బాసాని రాజయ్య అకాల మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రజా సంఘాల నాయకులు ఆయన మృతదేహానికి మంగళవారం ఎర్ర జెండాతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ బాసాని రాజయ్య తన చివరి శ్వాస వరకు కార్మికుల హక్కుల కోసం నిలబడ్డారని మంథని నియోజకవర్గంలో అనేక గ్రామాలలో హమాలి కార్మిక సంఘాలను స్థాపించి వేలాది కార్మికులకు ఉపాధి కల్పించి కార్మికుల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఆయన మరణం మంథని నియోజకవర్గంలో హమాలీ కార్మిక ఉద్యమాలకు తీరని లోటూ అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని హమాలీ కార్మికుల పక్షాన పోరాడుతామని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,హమాలి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్తులకు లబ్ధి ఏది?



ప్రజాపక్షం/ముత్తారం/మంథని : తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల కోసం జారీ చేసిన జీఓ నం. 2 ప్రకారం అరుదైన వ్యాధిగ్రస్తులకు సత్వరమే లబ్ధి చేకూరడం లేదని పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన దివ్యాంగుడు తోకల మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మంథని లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడారు.గత 10 సంవత్సరాల నుండి ప్రభుత్వం తో పోరాడితే గత సంవత్సరం అరుదైన వ్యాధిగ్రస్తుల కోసం ప్రభుత్వం జీఓ నం 2 జారీ చేసిందని, అయితే ఈ జీఓ నం 2 లో అరుదైన వ్యాధిగ్రస్తులతో పాటు ఇతర దివ్యాంగులను చేర్చడంతో తన లాంటి అత్యవసర, అరుదైన వ్యాధిగ్రస్తులకు లబ్ధి దూరం అవుతున్నట్లు బాధను వ్యక్తం చేశారు. తోకల మహేష్ అరుదైన వ్యాధి మస్కులర్ డిస్ట్రోఫీ అనే కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు.ఈ వ్యాధి 10 లక్షల మందిలో ఒకరికి వస్తుందని, మంథని నియోజకవర్గ పరిధిలో తాను ఒక్కడే బాధితుడిగా మంచానికి పరిమితమై ఉన్నట్లు చెప్పారు.ఈ వ్యాధి వల్ల వ్యాధిగ్రస్తుల అంతర్గత అవయవాలు రాను రాను క్షీణించి, మరణానికి చేరువ అవుతారని కన్నీటిపర్యంతమయ్యారు.ఇలాంటి బాధితులు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 9 మంది ఉన్నట్లు మహేష్ తెలిపారు. అందుకే దివ్యాంగుల ప్రత్యేక జీఓ నం 2 లో సాధారణ దివ్యాంగులతో సమానంగా తమ లాంటి అరుదైన వ్యాధిగ్రస్తులను కలిపి చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు తనకు అండగా నిలిచి లబ్ధి చేకూర్చాలని పత్రికా ముఖంగా విరవించారు.

## కిక్ బాక్సింగ్‌లో జగిత్యాల బుడతడు సాయి సృజన్ రాణింపు



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : తన తల్లితండ్రులు నమ్ముకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న వయసులోనే బాక్సింగ్ లో రాణిస్తున్నాడు ఓ బుడతడు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మిట్టపల్లి సత్యం గాయత్రి దాంపతుల కొడుకు సాయి సృజన్ తొమ్మిది సంవత్సరాలు జగిత్యాల పట్టణంలోని శ్రీనిధి ప్రవేట్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి సాయి సృజన్ ను తండ్రితండ్రులు కిక్ బాక్సింగ్ వైపు ప్రోత్సహించగా కోచ్ రామాంజనేయులు సాయి సృజన్ ప్రతిభను గుర్తించి కిక్ బాక్సింగ్ లో నైపుణ్యాలను నేర్పించారు. సాయి సృజన్ హైదరాబాద్, వనపర్తి, వరంగల్, మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో సత్తా చాటారు. పూణే, జార్ఖండ్ లో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొని సాయి సృజన్ అద్భుతమైన ప్రతిభ కనబర్చాడు. సాయి సృజన్ నేపన్స్ , నాన్ చాక్, స్టిక్ ఫైటింగ్ లో కూడా శిక్షణ పొందాడు. జిల్లా, జాతీయ, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీ లలో పాల్గొని అనేక మెడల్స్ ను సాయి సృజన్ గెలుపొందాడు. సాయి సృజన్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్లులు షేక్ యాస్మిన్ భాష, ప్రస్తుత జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభినందించారు. ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు, తన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తానని సాయి సృజన్ చెప్తున్నాడు.

## వైద్యారోగ్య శాఖలో ఇంటర్వ్యూలు

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.


# ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థిని అభినందించిన జిల్లా అధికారి..



ప్రజాపక్షం/బైంసా : కుబీర్ మండలంలోని పల్సి ఉన్నత పాఠశాల లో అత్యుత్తమంగా మార్కులు సాధించిన విద్యార్థిని తామీన్ బేగం ను,వారి ఇంటికి వద్దకు వెళ్లి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం గా భావించవచ్చు.ఇలాంటిది జిల్లా విద్యాశాఖ చరిత్రలో ప్రథమమని ఈ సందర్భంగా అందరూ అభిప్రాయపడ్డారు.జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు 492 సాధించిన విద్యార్థిని తామీన్ బేగం ఇంటిని సందర్శించి,విద్యార్థినిని వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె ఇంకా కృషి చేసి,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,ఇది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే గొప్ప అవకాశం అని ఆయన సూచించారు.గ్రామస్తులు,వారి తల్లిదండ్రులు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి తమ ఇంటికి వచ్చి విద్యార్థిని అభినందించడం ఎంతో గొప్పగా,తమ అదృష్టంగా భావించామని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,మిఠాయిలు అందించారు.గ్రామ పెద్దలు,గ్రామస్తులు, అందరు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యను అందరూ ప్రశంసించడం జరిగింది.విద్యార్థి కూడా ఎంతో సంతోషంతో తాను పల్సి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివానని,ఉపాధ్యాయులు చక్కగా బోధించడం వల్ల తాను ఇన్ని మార్కులు పొందగలిగానని,ఇప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా తన ఇంటికి వచ్చి అభినందించడం చాలా గొప్ప అనుభూతి అని,ఇది ఎప్పటికీ మర్చిపోలేనని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీఎంఓ ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు హన్మాండ్లు,ధర్మపురి రాజన్న,రాజు, గ్రామస్తులు,విద్యార్థిని తల్లిదండ్రులు, విడీసీ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

# బాలశక్తి -జిల్లా బాలికలకు వరం..




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ పట్టణంలో నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జరుగుతున్న ప్రధానోపాధ్యాయులు జీవశాస్త్ర,భౌతిక శాస్త్ర,తెలుగు,హిందీ,ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో బాలశక్తి ఇంచార్జి ఉపాధ్యాయురాలు శ్రీమతి దేవిప్రియ బాలశక్తి కార్యక్రమం యొక్క ప్రధాన ఉదేశాలు,4 ప్రధాన విభాగాలు,వాటి కార్యక్రమాల నిర్వహణ మొదలగు అంశాలు,ఉపాధ్యాయులకు పిపిటి ద్వారా వివరించడం జరిగింది.గౌరవ కలెక్టర్ చొరవతో ఇప్పటివరకు సంక్షేమ పాఠశాలల్లో కొనసాగిన బాలశక్తి కార్యక్రమం జూన్ 15వ తారీకు నుండి నిర్మల్ జిల్లా ఓని 118 ఉన్నత పాఠశాలలో ప్రారంభించి,అమలు చేయడం జరుగుతుందని,సూచించడం జరిగింది.ఈ కార్యక్రమము బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఉపాధ్యాయులందరూ తమ సహకారాన్ని అందించి విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 342 మంది ఉపాధ్యాయులు హాజరైనారు.వారందరికీ అన్ని రూములలో ఈ బాలశక్తి కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించారు.



# ట్రాన్సుఫార్మర్ చోరీ జరగకుండా చర్యలు

ప్రజాపక్షం/నిజాంసాగర్: పంటపొలాల్లో తరుచుగా ట్రాన్సుఫార్మర్లు చోరీకి గురవుతుంటాయి. ఈ నేపథ్యంలో నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ నేతృత్వంలో విద్యుత్తుశాఖ అధికారులతో కలిసి ట్రాన్సుఫార్మర్ చోరీ కాకుండా రోడ్డు పక్కన గల ఓ ట్రాన్సుఫార్మర్‌కు మంగళవారం వెల్డింగ్ చేయించారు. ట్రాన్సుఫార్మర్ను తెరుచుకోకుండా ఇదే మాదిరిగా అన్ని గ్రామాల్లో రైతులు తమ పంటపొలాల్లో గల ట్రాన్సుఫార్మర్లను వెల్డింగ్ చేయించుకోవాలని కోరారు. తద్వారా దొంగతనాలు అరికట్టడం సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, విద్యుత్తు శాఖ లైన్ ఇన్స్పెక్టర్ శీను, లైన్‌మెన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అహిల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలు..



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లో గల పశుపతినాథ్ శివాలయ ప్రాంగణంలో మంగళవారం సామాజిక సమరసత వేదిక తెలంగాణ,హిందూ వాహిని ముధోల్ శాఖ ఆధ్వర్యంలో రాజమాత అహిల్యాబాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.రాజమాత జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస,చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు.ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఎన్నో ధైర్య సాహసాలు కలిగిన మహనీయురాలని ఆమె చరిత్రను గుర్తుచేశారు.యుద్ధ వీరురాలైన రాజమాత అందరికీ ఆదర్శప్రాయురాలని ప్రతి ఒక్కరు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆమె అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రబీంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసంవార్ సాయినాథ్,గ్రామ యువకులు,సాయిప్రసాద్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత..





ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల బాధ్యత చాలా కీలకమైందన్నారు.పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని,అందుకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుల సహకారం కూడా చాలా అవసరం అని ఆయన తెలిపారు.విద్యార్థుల యొక్క నమోదు,విద్యార్థుల్లో విద్యా ప్రగతి,విద్యా కార్యక్రమాల నిర్వహణ,విద్యార్థుల్లో సంపూర్ణ అభివృద్ధి,పాఠశాలలో నూతన కార్యక్రమాల అమలు,విద్యార్థులను పోటీ పరీక్షల్లో పాల్గొనేలా చేయడం,విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా చూసుకోవడం,క్రీడా నైపుణ్యాలు అలవర్చడం,వారి ఆరోగ్య పరిస్థితిని నిత్యం సమీక్షించడం,క్రమశిక్షణను అలవర్చడం,పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టడం,ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కలిసి గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని పాఠశాల అభివృద్ధికి కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నమోదును పెంచాలని సూచించారు.విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ,అభినందనలు తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ నర్సయ్య, సీఎంఓ ప్రవీణ్ కుమార్,రీసోర్స్ ఉపాధ్యాయులు తోడిసెటి పరమేశ్వర్,మైసాజీ,రాజశేఖర్,విజయ్ కుమార్‌లు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మిత్రునికి ఆపన్న హస్తం..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణం సుభాష్ నగర్ కాలనీలో నివాసముంటున్న సీతారాం అనే తమ తోటి మిత్రునికి గత కొన్ని నెలలుగా కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న 199697 విద్య సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థుల బృందం అందరూ కలిసి తమ తోటి మిత్రుడు కుటుంబం గడవక అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఆపదలో ఉన్న మిత్రుని ఆదుకోవడానికి తమ వంతు సహాయంగా 3700 విలువ గల నిత్యవసర సరుకులు అదే విధంగా 18000 రూపాయలు నగదును సుభాష్ నగర్ లో నివాసముంటున్న సీతారాం ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సహాయ కార్యక్రమంలో తోట రవి,బోయ భీమేష్,చందు,సురేష్,కలీం,శ్రీనివాస్,నరేందర్, బక్కన్న, రాము,రమేష్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల ప్రారంభంలోనే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు

- మండల విద్యాధికారి జమునాదేవి



ప్రజాపక్షం/గొల్లపల్లి : నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించనున్నట్లు మండల విద్యాధికారి జమునా దేవి అన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు ,ఏకరూప దుస్తులు అందించనున్నట్లు తెలిపారు .అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల లోనే చేర్పించాలని కోరారు .విద్యా సంవత్సరం ఆరంభానికి మరి కొద్ది రోజులే గడువు ఉండడంతో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశామని పాఠశాలలు జూన్ 12 నుంచి ప్రారంభం కావడంతో మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిందన్నారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జమునాదేవి, ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ చెరుకు రాజన్న ,సీఆర్పీ లు ప్రభాకర్ ,రాజేందర్ ,లచ్చయ్య ,రాజయ్య ప్రధానోపాధ్యాయులు మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# గుండెపోటుతో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సునీల్ మృతి

ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కనపల్లి సునీల్ కుమార్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ప్రముఖ వ్యాపారి అయిన సునీల్ తన రైస్ మిల్లులో రోజులాగే పనులు చూసుకుని ఇంట్లో నిద్రించగా అర్ధరాత్రి సమయంలో అస్వస్థతకు గురై భార్యను లే పాడు. వెంటనే సునీల్ మిత్రులు, కుటుంబ సభ్యులు చికిత్సకై ఆసుపత్రికి తరలించగా అప్పటికే సునీల్ మృతి చెందినట్లు వై ద్యులు తెలిపారు. అందరితో కలివిడిగా ఉండే సునీల్ కుమార్ మరణ వార్త తెలుసుకున్న బంధుమిత్రులు, పట్టణ వాసులు ఆ యన ఇంటికి భారీగా తరలివచ్చారు. మాజీ మంత్రి కొప్పుల ఈ శ్వర్ సతీమణి స్నేహలత సునీల్ అంత్యక్రియల్లో పాల్గొని శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చి తీవ్ర సంతాపం తెలిపారు.

# నేడు మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు బుధవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఏర్పాటు చేయనున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు అమృతా గార్డెన్స్ ధర్మారంలో డిచ్‌పల్లి, మోపాల్, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలాల కాంగ్రెస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం సాయంత్రం 4 గంటలకు ధర్పల్లిలో పాత గురడికాపు సంఘంలో ధర్పల్లి, సిరికొండ ఇందల్వాయి మండలాల కాంగ్రెస్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా ఎమ్మెల్యే బల్మూరి వెంకట్, రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ గౌరవ చౌర్మన్ తిరుపతి అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులుగా మానాల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీబీ పీఏసీఎస్ చైర్మన్ డైరెక్టర్లు పీసీఈ డెలిగేట్స్ డీసీసీ డెలిగేట్స్ పార్టీ అన్ని విభాగాల రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పాల్గొంటారని తెలిపారు. సమావేశానికి ప్రతి గ్రామం నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొనాలని కోరారు.

# 29 నుండి ఇంటర్ సప్లిమెంటరీ

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : 29 నుండి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం కానుందని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎ కనామిక్స్ సబ్జెక్టుల మూల్యాంకనం విధులలో పాల్గొనేందుకు గాను ప్రభుత్వ ఎయిడెడ్, మోడల్ అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న ఆయా సబ్జెక్టుల లెక్చరర్ల ఆర్డర్ కాపీలు కళాశాల లాగిన్లలో నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రిన్సిపాళ్లు మూల్యాంకన విధుల్లో పాల్గొనేందుకు వీలుగా అధ్యాపకులను రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలిపారు. అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నుంచి వెంటనే తమ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను డౌన్‌లోడ్ చేసుకుని 29న ఉదయం పది గంటలకు ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేట్ ఎయిడెడ్ ఆయా గురుకుల కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. నాట్ అపాయింట్‌మెంట్ లిస్ట్‌లో ఉన్న అధ్యాపకులను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు.

# ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా పోచయ్య

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా పోచయ్యను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆసిఫాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పోచయ్యకు ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అందె జీవన్‌రావుకు ఆయూష్ లెజెండ్ అవార్డు ప్రదానం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : గుంజీళ్ల మాస్టర్ అందె జీవన్‌రావుకు ఆయూష్ లెజెండ్ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. 24 నుండి 26 వరకు రాష్ట్రంలోని లోనావాలా పర్యాటక పట్టణంలో నిర్వహించబడిన గ్లోబల్ ఆయూష్ సమ్మిట్ 2025 అంతర్జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో గుంజీళ్ల అందె జీవన్‌రావుకు ఆయూష్ లెజెండ్ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. అందె జీవన్‌రావు మానవాళికి ఉపయోగపడే సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై పరిశోధన కార్యశాలలు గత 7 సంవత్సరాలుగా ఏక కాలంలో నిర్వహిస్తూ గుంజీళ్ల మాస్టర్‌గా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. అందె జీవన్‌రావు పలు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ సదస్సులలో సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించి ప్రసంగించటంతో ఆయూష్ రంగంలో మంచి గుర్తింపును పొందినారని, కార్యక్రమ నిర్వాహకులు అన్నారు.

ఆయూష్ వైద్యరంగంలో అందె జీవన్‌రావు చేసిన విశిష్ట కృషి, సేవలకు గుర్తింపుగా ఆయూష్ లెజెండ్ అవార్డును ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఆయూష్ సమ్మిట్ కార్యక్రమ నిర్వాహకులు అందె జీవన్‌రావును మెమోంటో అవార్డుతో ఘనంగా సన్మానించారు.

# 30న అక్షరకిరణోద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : అక్షర కిరణం సమన్వయ కమిటీ నిర్వహణలో 1991 సంపూర్ణ అక్షరాస్యత సాధనలో అక్షర కిరణోద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ఈనెల 30న నిర్వహించనున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ బాధ్యులు సిర్పలింగం, రెడ్డి రాజయ్య తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో 32 ఏళ్ల తర్వాత అక్షర కిరణోద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి ఆనాడు గ్రామగ్రామాన ప్రజల్లో చైతన్యాన్ని కలిగించిన కళాకారులందరిని ఒకే వేదికపై తీసుకవచ్చి సన్మానించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. దీంతో పాటు జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని ఆనాటి అక్షర కిరణోద్యమ కళాకారులు, యువకులు, కళాకారులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్సారెడ్డి, రాజకిషన్, వెంకటేష్, నర్సింగ్, సాయిబాబు, రమేష్ పాల్గొన్నారు.

# అయిలాపూర్ శివారులో మహిళ దారుణహత్య



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మండలంలోని అయిలాపూర్ రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళను హత్య చేశారు. బండరాళ్ల సమీపంలో మృతదేహం లభ్యమవ్వటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. హత్య జరిగిన తీరును పోలీసులు ప్రాథమికంగా పరిశీలించగా ఉరి వేసి చంపినట్లు ఆనవాళ్లు గుర్తించారు. ఎస్సై చిరంజీవి వివరాల ప్రకారం హత్యకు గురైన సాదా సుమలత (42) షాపూర్ గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. ఆమె కూలీగా జీవనం సాగిస్తున్నారు. మే 26న సిహెచ్ కొండూర్ గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లారు. అయితే రాత్రి ఇంటికి తిరిగి రాకపోవటంతో ఆమె కుమారుడు సాదా సంజయ్ బంధువులతో కలిసి వెతకగా పోలీసులు అయిలాపూర్ వెళ్లే రోడ్డు రైతుఫారం సమీపంలోని బండరాళ్ల వద్ద ఆమె మృతదేహాన్ని గుర్తించారు. సంజయ్ ఫిర్యాదు మేరకు నందిపేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు నిందితుల కోసం క్లూస్ టీమ్‌తో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అమ్మనగర్



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : అమ్మనగర్‌లోదాదాపు వారం రోజులుగా వీధి దీపాలు వెలగక అంధకారం నెలకొందని, పాములు, తేళ్ళు భయంతో కాలనీవాసులు అల్లాడుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, అమ్మనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెంజర్ల నరేస్ అన్నారు. మంగళవారం మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌ని మునిసిపల్ ఆఫీసులో, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని క్యాంపు ఆఫీసులో అమ్మనగర్ కాలనీవాసులు కలిసి అమ్మనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, అమ్మనగర్ గృహ వాసుల సంఘం అధ్యక్షుడు యెండల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, ఉపాధ్యక్షుడు మాడవేటి వినోద్ కుమార్, కోశాధికారి యెండల మహేందర్, దగ్గుల మధుసూదన్, బత్తుల ప్రవీణ్ కుమార్, కత్రోజి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఎన్నికలు




ప్రజాపక్షం/ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణంలోని నవనాథపురం ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 30న ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారులు సుంకరి గంగామోహన్, చరణ్‌గౌడ్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 29న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నవనాథపురం ప్రెస్‌క్లబ్‌కు చెందిన సభ్యులు నామినేషన్ వేయవచ్చన్నారు. 30న ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చని సూచించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి పదవులకు పోటీ ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న సభ్యులు ఏదైనా ఒక పదవికి పోటీ చేసే అర్హత ఉంటుందన్నారు. ఒకరికంటే మించి అభ్యర్థులు ఉంటే ఈనెల 30న ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పోలింగ్ నిర్వహించి విజేతలను ప్రకటిస్తామన్నారు. కావున సభ్యులందరు 30వ తేదీన ప్రెస్‌క్లబ్ భవనానికి రావాలని వారు కోరారు.


# లాభాపేక్షతో కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## టాస్క్‌ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఫర్టిలైజర్ దుకాణదారులు లాభాపేక్షతో కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని రసీదు లేకుండా విత్తనాలు రైతులు కొనుగోలు చేయరాదని ఏడీఏ హలీం అహ్మద్ మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ నాగేష్ అధికారులు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు విత్తనాలు, కల్తీ విత్తనాల నివారణకై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయశాఖ, సీడ్స్ సర్టిఫికేషన్, పోలీసుశాఖ సంయుక్తంగా తనిఖీ చేసి విత్తనాల మందుల స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్‌లు, విత్తన ప్యాకెట్లు లాట్ నెంబర్లు, సర్టిఫికేషన్, వాలిడిటీ తేదీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను మోసం చేయాలని కల్తీ విత్తనాలు, మందులు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవటమే కాకుండా లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాల కోసం కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు రసీదులు ఇవ్వాలని రైతులు విత్తన రసీదు బిల్లులు పంట పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ అలీ, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, ఏఈఓ చక్రపాణి పాల్గొన్నారు.

# ఉత్తమ నాట్యగురువు పురస్కారాన్ని అందుకున్న నవనీత

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శివాని నృత్య కళాశాల గురువు తాళ్లపల్లి నవనీతకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సిరాజ్ డాన్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ కళావైభవం 2025 లో నాట్య గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జీ డాక్టర్ బూర్గుల మధుసూదన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రొడ్యూసర్ నటి డాక్టర్ రాజకౌశలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభను చాటుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రానికి చెందిన నవనీతకు ఉత్తమ నాట్య గురువు పురస్కారం అందించారు. రవీంద్రభారతిలో నవనీత తన శివాని అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం కూచిపూడితో పాల్గొని తమ ప్రతిభను చాటారు. నవనీత గౌడ్ శివాని నాట్యమండలిని నెలకొల్పి చిన్నారులకు నృత్యంలో శిక్షణనిస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలకు పంపి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో చదివే చిన్నారులకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల తరగతులు నిర్వహిస్తూ చిన్నారులను నృత్యంలో మంచి గుర్తింపు తెస్తున్నారు. నాట్య గురువు నవనీతగౌడ్‌ను రాష్ట్రస్థాయి నాట్య గురువు పురస్కారం దక్కడం పట్ల జిల్లా ప్రజలు ప్రముఖులు కళాకారులు శుభాకాంక్షలు తెలిపారు.



## బావిలోపడ్డ లేగదూడ.. సురక్షితంగా రక్షించిన గ్రామస్థులు

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలం సరండి గ్రామంలో మంగళ వారం ఉదయం ఓ లేగ దూడ ప్రమాదవ శాత్తు బావిలో పడింది. ఇది గమనించిన కొందరు యువకులు వెంటనే గ్రామ పెద్ద లకు సమాచారం అందించారు. గ్రామ పెద్దలు హుటాహుటిన బావి వద్దకు చేరు కుని, ఎంతో శ్రమకోర్చి లేగ దూడను సుర క్షితంగా బయటకు తీశారు. తమ దూడ ప్రాణాలు కాపాడిన గ్రామస్తులకు యజ మాని సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు, యువకులు మాట్లాడుతూ మన చుట్టుపక్కల ఉండే జం తువులను దయతో చూసుకోవాలని అన్నా రు. జంతువుల పట్ల ప్రేమను పెంచుకోవ డానికి, వాటిని కాపాడటానికి మనకు వీలై నంత సహాయం చేయాలని కోరారు. మూ గజీవుల పట్ల సానుభూతి, మానవత్వం చూపడం ద్వారా, వాటి పెరుగుదలకు కృషి చేయడం ద్వారా మన సమాజం మరింత దయార్ద్ర హృదయంతో కూడిన మంచి సమాజంగా మారుతుందని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పె ద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సిర్పూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్‌నగర్ లోని సంఘ భవనంలో నూతనంగా ఎన్ని కైన మండల కమిటీ అధ్యక్షులు, తాలూకా కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం జరిగింది. గౌరవాధ్యక్షులు గజ్జి రామయ్య, పెద్దపల్లి కిషన్ రావు, తాటి రామచందర్, పుప్పాల సత్యనారాయణ ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాగజ్‌నగర్, సిర్పూర్, కౌటాల, చింతల మానపల్లి, పెంచికల్పేట్, దహెగాం మండ లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికా రులు పాల్గొన్నారు. నూతన తాలూకా అధ్య క్షులుగా సుంకరి తిరుపతి, ప్రధాన కార్యద ర్శిగా గోలేం వెంకటేశం, కోశాధికారిగా కస్తూరి అఖిలేష్, యువక మండల అధ్యక్షు లుగా ఉప్పు సంపత్, సంయుక్త ప్రధాన కార్యదర్శిగా తన్నీరు పోచం ఎన్నికయ్యా రు. కుల ధృవీకరణ పత్రాలు సంఘ భవ నంలోనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటా మని వారు వెల్లడించారు. తమది మహాస భకు అనుబంధ సంస్థ అని, ఎన్నికలు ఏక గ్రీవంగా జరుగుతాయని స్పష్టం చేశారు. మరో వర్గం చేపట్టిన సభ్యత్వ నమోదుకు తమ సంఘానికి సంబంధం లేదని వారు తేల్చి చెప్పారు. తాలూకాలోని అన్ని మండ లాల అధ్యక్షులు సిర్పూర్ తాలూకా కమి టీని ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘ ఐక్యతతో ముందు కు సాగాలని నాయ కులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గం లోని అన్ని మండ లాల మున్నూరు కాపు సంఘం నాయ కులు, సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు భాష గొప్పతనాన్ని చాటాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

### ఎస్‌సిఇఆర్‌టి పరిశీలకులు ఓం ప్రకాష్



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** తెలుగు భాష ఎంతో తియ్యనైనదని, గొప్ప చరిత్ర కలిగినదని, భాష యొక్క విశి ష్టతను అందరికీ తెలియజేయాల్సిన బాధ్యత తెలుగు ఉపా ధ్యాయులందరిదని ఎస్‌సిఇఆర్‌టి రాష్ట్ర పరిశీలకులు బి. ఓం ప్రకాష్ ఉద్ఘాటించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంట ప్రభుత్వ పాఠశాల శిక్షణ కేంద్రంలో జరిగిన పద్య వైభవం సెషన్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రతి తెలుగు ఉపాధ్యాయుడు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని, ప్రత్యే కతలను, మాధుర్యాన్ని తెలుసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, తెలుగు భాష వైభవాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడికి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలుగు భాష పట్ల తనకున్న అభిమానాన్ని తెలుపుతూ తెలుగులో తాను చేసిన ఎంఫిల్, పిహెచ్‌డి పరిశోధనలను, వివిధ మేధావుల నుండి పొందిన జ్ఞానాన్ని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. తెలుగు భాష యొక్క ఉపయోగాన్ని మరిం తగా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష మంచిర్యాల జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, శిక్షణ కేంద్రం ఇంచార్జ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి, డిఆర్‌పిలు కొండు జనార్ధన్, నీలాదేవి, సత్యం యాదవ్, రమేష్, వివిధ మండ లాల నుండి వచ్చిన తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేశ్‌పూర్, సోనాపూర్‌లో పొడిదినం.. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/ వాంకిడి :** వాంకిడి మండలంలోని గణేశ్ పూర్, సోనాపూర్ గ్రామాల్లో వర్షాకాలంలో వ్యాధులు ప్రబ లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పొడిదినం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి పరిస రాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవిదాస్ మాట్లాడుతూ నీరు నిల్వ ఉండే ప్రదేశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుళాయిలు, పాత టైర్లు, కొబ్బరి బొండా లలో నీరు నిల్వ ఉంచకూడదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మలేరియా, డెంగీ, జ్వరాల వంటి సమస్య లను నివారించవచ్చని సూచించారు. అంతేకాకుండా, వైద్య శిబిరం ఏర్పాటు చేసి 43 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తనమూనాలు సేకరించారు. వారికి అవసర మైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ విద్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ భగవాం దాస్, నర్సులు సునంద, ఆశా కార్యకర్తలు, గ్రామపంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగలు వేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం / దండేపల్లి :** రైతులు చట్టవిరుద్ధంగా పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని దండేపల్లి ఎస్ఐ తహసీనుద్దీన్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ భూముల యజమానులు లేదా వ్యవసాయం చేసే రైతులు ఎవరైనా పంట పొలాల చుట్టూ లేదా భూముల చుట్టూ విద్యుత్ తీగలు అమర్చడం చట్ట రీత్యా నేరమని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల మూగజీ వాలు, మనుషులు విద్యుత్ షాక్‌కు గురై మరణించే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు తమ పంట పొలాల చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చకుండా కేవలం కంచె మాత్రమే వేసుకోవాలని సూచించారు. అటవీ జంతువుల కోసం ఎవరైనా పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగలు అమర్చితే కఠినమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.

## ఘనంగా నెహ్రూ వర్ధంతి

**ప్రజాపక్షం/ వాంకిడి :** వాంకిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య పోరాటంలో కీలక నాయకుడు, రచ యిత, చరిత్రకారుడైన నెహ్రూ భారత రాజకీ యాల్లో శక్తివంతమైన నెహ్రూ గాంధీ కుటుంబా నికి మూల పురుషుడని కొనియాడారు. పండిత్ జీగా ప్రజల హృదయాల్లో నిలిచిన నెహ్రూ సేవలు మరువలేనివని. దేశ నిర్మాణానికి ఆయన వేసిన బలమైన పునాదులు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్రే సురేందర్, యుగంత్, దుర్గం దీపక్, రాశాద్, ఝాడే సునీల్, విజయ్, చునర్కర్ లడ్డు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ చదువుకు రమాబాయే వెన్నుదన్ను



**ప్రజాపక్షం / వాంకిడి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకు వెన్నుముకలా నిలిచిన ఆయన సతీమణి రమాబాయి నేటి మహిళా లోకానికే ఆద ర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, సీనియర్ బౌద్ధోపాసకులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జయరాం ఉప్రే అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి 89వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె తన సంతా నాన్ని కోల్పోయినా బాధపడలేదని, బాబాసాహెబ్ చదు వుకు అండగా నిలిచారని చెప్పారు. తమ జాతి, దేశ ప్రజల కోసం డాక్టర్ బిఆర్. అంబేదర్‌ను తీర్చిదిద్దిన మహోన్నత మహిళ రమాబాయి అని వారు పేర్కొన్నారు. నేటి మహి ళలు తమ కుటుంబంలో తమ వారి అభివృద్ధి కోసం రమా బాయిని ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్, అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయ కులు ఉప్రే రోషన్, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ యాప రోడ్డుకు శాశ్వత నిర్మాణం చేపట్టాలి

### బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి



**ప్రజాపక్షం/ కాసిపేట :** కాసిపేట మండలం కొండాపూర్ యాప వద్ద రోడ్డు చిన్న వర్షానికే చెరువును తలపిస్తోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి పల్లె చంద్రయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి మాట్లాడుతూ కాసిపేట మండలంలోని గ్రామాలకు మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల వెళ్లడానికి యాప రోడ్డు ప్రధాన మార్గమని తెలిపారు. విపరీతమైన రద్దీ ఉండే ఈ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో చిన్న వర్షా నికే మోకాళ్ల లోతు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సహా అధికా రులు కాసిపేట మండలంలో ఏ కార్యక్రమానికి వెళ్లాలన్నా ఈ రోడ్డు గుండానే వెళ్తున్నారని, ఇప్పటికైనా స్థానిక ఎంఎల్‌ఎ, ప్రజాప్రతిని ధులు, అధికారులు స్పందించి రోడ్డుకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు ఇందిరమ్మ ఇళ్లు!

**ప్రజాపక్షం/ సిర్పూర్ :** మండలంలోని అభాగ్యులైన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేయనుంది.గత నెల 6న సిర్పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజవాన్ ఉల్లా ఖాన్ చొరవతో అనాథల దీనస్థితిని వివరిస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మానవతా దృక్పథాన్ని పలు పత్రికలు కథనాలుగా ప్రచురించాయి. దీనిపై వెంటనే స్పందించిన మాజీ ఎంఎల్‌సి ఫారూఖ్ హుస్సేన్ మంత్రి సీతక్కకు వివరించగా, ఆమె తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్‌కు తగిన ఆదేశా లు జారీ చేశారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అనాథలకు సైతం చోటు దక్కింది. తమకు సొంతిళ్లు మంజూరు కానుండటంతో సిర్పూర్ టి మండలంలోని అనాథ పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. వారి తరపున సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేసిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

## హమాలీ రేట్లు 12 శాతం పెంపు



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కాగజ్ నగర్‌లోని రాజస్థాన్ భవన్‌లో మంగళవారం జరిగిన చర్చల్లో హమాలి రేట్లను 12 శాతం పెంచు తూ వ్యాపారులు, హమాలి యూనియన్ నాయకులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్‌లోని ప్రముఖ వ్యాపారులు, మార్కెట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, హమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఒప్పందంలో ఇరు పక్షాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా కాగజ్ నగర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు, మార్కెట్‌లోని యజమానులందరికీ హమాలి యూని యన్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగ జ్‌నగర్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటర మణ, మహేష్ లోయ, కమల్ కిషోర్ బంగ్, తోడూరు విజయకు మార్, నందు కిషోర్ జాజు, అరుణ్ అగర్వాల్, రామోజీ శ్రీనివాస్, కొకుముట్ల సత్యనారాయణ, హరి సోని, హమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గులాం దస్తగిరి, అలవాల చంద్రయ్య, హమాల్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.